6. ఏలెడివారు నడువ - మ్రోలవస్త్రంబులను - నేల బరిచిన రీతిగా - నా యేసు - మ్రోలబరిచిరియట్లుగ = ఏల యీ కోడిగంబు - లేల నీమీద కంటు - ఏమి నేరంబు లేదుగ ॥ఏమి॥

7. చాల బాధించి క - పాల స్థలమునకు వచ్చి - నేల బాతిరి కొయ్యను - నా యేసు - జాలి రవ్వంత లేకను = కాలు సేతులినుప చీలలతో బిగించ - జిమ్మి రక్తంబు గారెను ॥ఏమి॥

8. నాదేవ నా దేవ - నన్నెందుకై విడిచి - నా వంచు మొరబెడితివి - నా యేసు - నమ్మితివి లోబడితివి = వేదనధికంబాయె - నే దిక్కులేనట్టు - యూదాళి కగుపడితివి ॥ఏమి॥

9. అంధకారము దేశ - మంతట గలిగెను - ఆవరించెను సూర్యుని - నా యేసు - ఆలయపు తెరచినిగెను = బంధ స్తంభమునుండి - బహు గొప్ప శబ్దముతో బిలిచెద వేమిట్లను ॥ఏమి॥

10. ఓ తండ్రి నీ చేతి - కొప్పగించుచున్నాను - ఒనరంగ నా యాత్మను - నా యేసు - అని ప్రాణమును వీడెను = ఏ తప్పిదంబు లేక - నీ పాటునొందితివి - ఎంతో వింతై నిలుచును ॥ఏమి॥

11. నీ చాత్మ డొకడు నిఙ్ఞ - నీల్గి బల్లెంబుతోడ - నీ ప్రక్క బొడిచె చావను - నా యేసు - నీరు నెత్తురు గారెను = ఏచియున్నట్టి కస్తి - కెట్లు నీ యొడలుసైచె - నెంతో చోద్యంబు చూడను ॥ఏమి॥

12. పాపాత్ములకు పూట - బడిన వల్లనే యింత - పరితాపమరణమాయెను - నా యేసు - ఎరిగే యనుభవించెను = నా పాప ఫలము నిన్ను - వేపాట్లు బెట్టి చంప - నోపితివయ్య ప్రేమను ॥ఏమి॥

13. ఎంత యమూల్యమైన - దెంతయనంతమైన - దెంతయగాధమైనది - నా యేసు - ఎంతో యుచితమైనది = ఎంతో వింతైన ప్రేమ - ఏహ్యులమైన మాకు - ఏల కనుపర్చబడ్డది ॥ఏమి॥

14. ప్రేమాతిశయుడనేను - ఏ మాత్రుడను నెన్న - నా మానసమున కందను - నా యేసు - ప్రేమ సారంబు తెలియను = పామరాళిని బ్రోచు - క్షేమాధికారి నిన్ను - యేమంచు వర్ణింతును ॥ఏమి॥

*- బేతాళ జాన్*



## 206 సిలువ శ్రమలు

రా - రేగుప్తి తా - అట

1. [1]కరుణసాగర వీవేకావా - మరణమొంద సిల్వ మెట్టకు మోసినావా = కరుణ సాగర వీవెకావ = మరియు కల్వరి మెట్టమీఁదను కడకు మేకులుఁ గొట్టబడి నీ - మరణరక్తము చేత నరులకు - పరమరక్షణఁ దెల్పినావా ॥కరుణ॥

2. నజరేతు పుర [2]విహారా - నరులఁ బ్రోవ [3]నరు దెంచినావా = నజరేతు పురవిహారా = ప్రజలపాపముఁ బరిహరించియు - ప్రజల [4]సద్గతి నొందఁ జేయను - విజయమునుఁ బొందితివి యిలలో - సజనులందరు భజనసేయఁ గ ॥నజరేతు॥

3. మరియయనే కన్యకుమారా - నరకబాధఁ దప్పించినావా = మరియయనే కన్యకుమారా = మార్గసత్యము జీవనములీ - మహిని నమ్మిన వారి కెల్లను - మీరెగాకిఁక వేరేలేరని - సారెసారెకుఁ జెప్పినావా ॥మరియయనే॥

4. మహిలోను మనుజకుమారా = యహో తండ్రిని వేడినావా = మహిలోను మనజకుమారా = యిహములోనిను నమ్మువారిని - బహు నీ కటాక్షంబుచేతను - మహిమజనకా గావుమనుచు - [5]త్రాహియని బ్రార్థించి నావా ॥మహిలోను॥

5. పరమతండ్రి ప్రియకుమారా - [6]పావనముజేయ మీరేకారా = పరమతండ్రి ప్రియకుమారా = పరముడా నీ పంచగాయము [7]లరయగా రక్తముతో నిండెను - ధరను మా పాపములుఁ - గడుగను - [8]చిరముగా ను[9] త్త రమునాయె ॥పరమతండ్రి॥

*- గొల్లపల్లి నతానియేలు*

## 207 సిలువ మరణము

రా - పంతువరాళి తా - అట

ఎంత గొప్ప బొబ్బ పుట్టెను - దానితో రక్షణ మంతయును సమాప్త మాయెను = ఎంత గొప్ప బొబ్బ పుట్టెను - యేసునకుఁ కల్వరి మెట్టను - సంతసముతో సిల్వఁ గొట్టఁగ - సూర్యుఁ డంధకారమాయెను ॥ఎంత॥

---

[1]ప్రేమయనే సముద్రము. [2]సంచరించినవాడా. [3]వచ్చినావా. [4]మంచిస్థితి. [5]కృప చూపించుము. [6]పరిశుద్ధులుగాజేయు. [7]చూడగా. [8]స్థిరముగా [9]ఆదర్శ మాయెను.